# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 06 నవంబర్ 2024

Digital Edition


# డ్వాక్రా గ్రూపులకు భారీగా రుణాలు

## బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి



ప్రజా గొంతుక డెస్క్ బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు.స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. "కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్



ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు మరో సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. మెట్రో ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎప్పటికప్పుడు టెక్నాలజీని అప్డేట్ చేస్తున్నామని మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ప్రయాణికులు సులువుగా మెట్రో టిక్కెట్లను బుక్ చేసుకునేలా రూపొందించిన 'గూగుల్ వాలెట్'ను ఎన్వీఎస్ రెడ్డి ప్రారంభించారు. రిచ్ కమ్యూనికేషన్ సర్వీసెస్ (ఆర్సీఎస్) టెక్నాలజీని ఉపయోగించి రూపొందించిన ఈ వాలెట్తో ప్రయాణికులు క్యూలో నిలబడి టిక్కెట్లు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదని తెలిపారు. దీంతో సులభ ప్రయాణానికి కూడా దోహదపడుతుందని ఎన్వీఎస్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ నగరవాసులకు మెట్రో రైలు అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు అనేక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ముందుకు వెళ్తున్నామని మెట్రో ఎండీ తెలిపారు. మెట్రో రైలు విస్తరణతో హైదరాబాద్ నలుమూలల నుంచి వచ్చే ప్రయాణికులకు ప్రయాణం సులువుగా మారుతుందని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

# కంగ్రాట్స్ ట్రంప్ మిత్రమా..





ప్రజా గొంతుక డెస్క్ దేశాలు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన అమెరికా ఎన్నికలు 2024 ఫలితాలు రానే వచ్చేసాయి. మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మరోసారి గెలుపొందారు. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అన్ని వర్గ రంగాలకు సంబంధించి ప్రముఖులు, వివిధ దేశాది నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక భారతదేశ ప్రధాని మోడీ కూడా మరోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికనైనా ట్రంప్ కు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా మోడీ ట్రంప్ కు అభినందనలు తెలిపారు.హృదయపూర్వక అభినందనలు మిత్రమా.. అంటూ మోడీ ట్రంప్ ను ఉదేశిస్తూ పోస్ట్ చేసారు. మీరు మీ మునుపటి పదవీకాల విజయాల ఆధారంగా, మీ చారిత్రాత్మక ఎన్నికల విజయం సందర్భంగా.. భారతదేశం, అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మా సహకారాన్ని పునరుద్ధరించడానికి నేను ఎదురుచూస్తున్నట్లు ఆయన అన్నారు. మన ప్రజల అభివృద్ధి కోసం, ప్రపంచ శాంతి, స్థిరత్వం, ఇంకా శ్రేయస్సును ప్రోత్సహించడానికి పని చేద్దామని ఆయన రాసుకొచ్చారు.ట్రంప్ ను ఉదేశిస్తూ పోస్ట్ చేసారు. మీరు మీ మునుపటి పదవీకాల విజయాల ఆధారంగా,

# సోషల్ మీడియాలో పోస్టులపై ఏపీ కేబినెట్లో కీలక చర్చ



ప్రజా గొంతుక డెస్క్ సోషల్ మీడియాలో పోస్టులపై ఏపీ కేబినెట్లో కీలక చర్చ జరిగింది. సోషల్ మీడియాలో పోస్టులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్చను లేవనెత్తారు. కొంత మంది వైసీపీ నేతలు మళ్లీమళ్లీ పోస్టులు పెడుతున్నారని.. వారిపై ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోవట్లేదని పవన్ కల్యాణ్ కేబినెట్ సమావేశంలో పేర్కొన్నారు. కొంత మంది పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్కు వత్తాసు పలికిన కొంతమంది అధికారులు ఇప్పుడు కూడా కీలక పోస్టుల్లో ఉన్నారన్నారు. ఇలా అయితే ఎలా అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. కొంత మంది ఎస్పీలకు ఫోన్ చేసినా రియాక్టు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కింది స్థాయిలో ఉన్న డీఎస్పీలు, సీఐలపై నెపం నెట్టి తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. ఇంట్లో మహిళల పైనా పోస్టులు పెడితే ఊరుకోవాలా? అందువల్లే తాను రియాక్ట్ అవ్వాల్సి వచ్చిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం



ప్రజా గొంతుక డెస్క్ తితిదే ఛైర్మన్ గా బీఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. తిరుమలలో ఈవో శ్యామలరావు ఆయనతో ప్రమాణం చేయించారు.తితిదే ఛైర్మన్ గా బీఆర్ నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో బీఆర్ నాయుడు, 16 మంది పాలక మండలి సభ్యులతో ఈవో శ్యామలరావు ప్రమాణం చేయించారు. అనంతరం శ్రీవారిని బీఆర్ నాయుడు దర్శించుకున్నారు. తొలుత తితిదే ఛైర్మన్కు ఆలయ మహాద్వారం వద్ద అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుంచి ఆలయం లోపలికి వెళ్లిన ఆయన.. భూవరాహ స్వామివారిని దర్శించుకున్నారు.సామాన్య భక్తులకు త్వరగతిన దర్శనం కల్పించే విదంగా చర్యలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు. శ్రీవాణి ట్రస్టు నుంచి నిధులు దారి మళ్ళాయని ప్రజల్లో అపోహ ఉందని.. శ్రీవాణి ట్రస్టు నిధుల మళ్లింపుపై విజిలేన్స్ నివేదిక వచ్చిన అనంతరం ట్రస్టు కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్





ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో కులగణనను మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఉదయం ప్రారంభించారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు.

# నాగుపామును చీల్చి చెండాడిన డాబర్మాన్ డాగ్స్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సాధారణంగా పాములను చూడగానే ఎవరికైనా భీతి కలుగుతుంది. మనుషులేంటి.. అడవికి రాజు అయిన సింహం కూడా పామును చూసి తోకముడిచిన సందర్భాలు ఉన్నాయి. కానీ రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్లో రెండు డాబర్మాన్ కుక్కలు ఓ భారీ నాగుపామును చీల్చి చెండాడాయి.డాబర్మాన్.బ్రీడ్ గురించి పెట్ లవర్స్‌కు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వరల్డ్ ఫాస్టెస్ట్ డాగ్స్‌లో ఇది 8వ స్థానంలో ఉంది. ఇది జర్మనీ ప్రాంతానికి చెందినది. దీని వినికిడి శక్తి చాలా పవర్‌ఫుల్. యజమాని రక్షణ కోసం ఇవి ప్రాణాలను పణంగా పెడతాయి.ఈ కుక్కను పోలీసులు నేరస్థులను పట్టుకునేందుకు ఉపయోగిస్తారు. అపరిచితులతో దూకుడుగా ప్రవర్తిస్తుంది. వీటి లైఫ్ టైం.10 నుంచి 13 సంవత్సరాలు.ఇలాంటి రెండు డాబర్మాన్ డాగ్స్ ఓ నాగుపామును చీల్చి చెండాడాయి.ఆ దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:06







నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో సబ్ మార్కెట్ యార్డు నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నాగార్జున సాగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో సన్న రకం ధాన్యానికి 500/- బోనస్ ఇస్తుందన్నారు. ప్రతి ఐకెపి సెంటర్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి,మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్,మండల యూత్ అధ్యక్షులు అనుముల అంజి,డైరెక్టరు పాండు నాయక్, రాములు నాయక్, మంగమ్మ,మండల నాయకులు శాగం రాఘవ రెడ్డి,శౌరి నాయక్, కత్తి యాదగిరి రెడ్డి,వెంకన్న,బద్రి నాయక్,హచ్చు నాయక్,నగేష్ నాయక్,శ్రవణ్ కుమార్ రెడ్డి,వెంకటేశ్వర్లు,నారాయణ రెడ్డి,హరి నాయక్, శ్రీధర్ రెడ్డి,బొమ్ము సాయి,పాండు రంగా,రాజు సూరి,నాగ నాయక్,శంకర్ నాయక్, కృష్ణ, రాజోలు, మోతి,సర్దార్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కాపర్తి దేవాలయ భూమి నుండి వెంచర్ల రోడ్లకు అనుమతించేది లేదు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ నవంబర్: 06





పెద్దకాపర్తి అఖిలపక్షం ఆధ్వర్యంలో శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ మరియు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుందని దానిని రక్షించాలని వెంటనే 100 భూమికి ఎకరాలకు సరిహద్దులు నిర్ణయించి ఇట్టి భూములను కాపాడాలని నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాటి గారికి అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది తక్షణమే స్పందించిన కలెక్టర్ ఈరోజు సంబంధిత దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ బి సుమతి, ఈవో అంబటి నాగిరెడ్డి క్షేత్రస్థాయి పరిశీలనకు విచ్చేసి అఖిలపక్షం,గ్రామ ప్రజలు రైతుల సమక్షంలో భూమిని పర్యవేక్షించి ఇట్టి భూమిలో నుండి ఏ రియల్ ఎస్టేట్ వెంచర్ రోడ్డుకు గతంలో అనుమతి ఇవ్వలేదని, భవిష్యత్తులో ఇవ్వబోమని పార్టీల ప్రజల, రైతుల సమక్షంలో అధికారులు తెలపడం జరిగింది ఇందులో ఎలాంటి పనులు మట్టి తవ్వకాలు చేయకూడదని త్వరలోనే సరిహద్దులు నిర్వహించి కంచెను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది అప్పటివరకు ఎలాంటి పనులు చేపట్టిన సంబంధిత వ్యక్తులపై వాహనాలపై చట్టపరంగా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ విషయమై ఈరోజు ఉదయం గ్రామంలో దండోరా వేయించడం కూడా జరిగింది. వారి వెంట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ,మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్నస్వామి, బిజెపి మండల అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ, బిఆర్ఎస్ , బిజెపి బీఎస్పీ,ఎమ్మార్పీఎస్, నాయకులు బాలగోని రాజు, ముద్దసాని రమణారెడ్డి, ఏర్పుల రాకేష్ ,మాచర్ల యాదగిరి, బత్తుల శ్రీరంగం, కురు సత్తయ్య, పున్న విష్ణు, ఏర్పుల దామోదర్, పొట్లపల్లి లింగస్వామి,ఏర్పుల గణేష్, బండారు వెంకన్న, గుంటోజి నాగచారి, చిన్న లింగయ్య, కాటం సందీప్, మోర రాములు,ఏర్పుల తరుణ్, మోర అచ్చయ్య, పొట్లపల్లి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వేలో అధికారులతో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 6



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈరోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కుల గణన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని బీసీ కాలనీలో అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ఒకరి ఇంటికి ప్రభుత్వ సర్వే స్టిక్కర్ వేసి అనంతరం మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఇంటింటి సర్వే స్థానికంగా ఉండేటువంటి ప్రతి గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ సహకరించాలని అందరూ పాల్గొని సర్వేను విజయవంతం చేయాలని కులగణన సర్వే అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉద్యోగాలలోగాని విద్యలో గాని రాజకీయాలలో గాని అన్ని విధాలుగా ఎంతో ఉపయోగపడుతుందని ప్రతిపక్షాల మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఈ సర్వేకు మేధావులు ప్రొఫెసర్,లు స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులు అందరూ సహకరించవలసిన అవసరం ఉందని కోరారు కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ,ఎంపీడీవో ఫణిచంద్ర,మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి,సీనియర్ నాయకులు చిందం రవి, మారెపల్లి క్రాంతి,మండల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి కలెక్టర్.

సమగ్రంగా సర్వే జరగాలి. సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ.జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ చేయించాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ .

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి)





సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు.బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా... టేక్మాల్ మండలం కోరంపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సర్వే ద్వారా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు,సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగాకోరారు, రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు,జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు,ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారు,సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్ల ను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు . మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్ , జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అన్నారు.ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా..ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు.సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమం టేక్మాల్ తాసిల్దార్ తులసి రామ్, మండల అభివృద్ధి అధికారి విటల్, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సరైన తేమ శాతం (17% కన్నా తక్కువ) తో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపాలి. కలెక్టర్.

దళారులకు నమ్మి మోసపోవద్దు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)





వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా నిర్వహించేందుకు పూర్తి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని సాధించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం. కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలు భాగంగా టేక్మాల్ మండలం ఎల్లుపేట్ లోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఓ శ్రీనివాసరావు, తాసిల్దార్ తో కలిసి సందర్శించిన కొనుగోలు సమర్థవంతంగా నిర్వహణకు పలు సూచన చేశారు.ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, టేక్మాల్ తాసిల్దార్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

వేతనాలు లేక ఆందోళనలో అతిథి అధ్యాపకులు ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,పెండింగ్ వేతనాలను మంజూరు చేయాలని అతిథి అధ్యాపకుల జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు గుడూరి సింధుజ అన్నారు.బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన అత్యవసర సమావేశంలో వారు మాట్లాడుతూ అతిథి అధ్యాపకుల కు నెలల తరబడి వేతనాలు లేక పోవడం వలన కుటుంబ పోషణ కోసం అష్టకష్టాలు పడాల్సి వస్తోందని,ఆర్థిక ఇబ్బందుల వల్ల భాద్యతలు నిర్వర్తించడంలో అతిథి అధ్యాపకులు మానసికంగా ఎంతో ఒత్తిడి కి గురవుతున్నారని,ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న పొలిటికల్ సైన్స్, చరిత్ర భోదిస్తున్న అతిథి అధ్యాపకురాలు శ్రీమతి రాధ ప్రస్తుతం యశోద హాస్పిటల్ లో బ్రెయిన్ స్ట్రోక్ తో ఇబ్బంది పడుతూ చికిత్స పొందుతున్నారు.అలా ఎంతో మంది అతిథి అధ్యాపకులు మానసికంగా పని ఒత్తిడి కి గురు అవుతున్నారు.ప్రస్తుత ప్రభుత్వం నిధులు కేటాయించినా కూడా అధికారుల నిర్లక్ష్యం వలన ప్రతి నెల వేతనాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని అన్నారు.అతిథి అధ్యాపకులు కూడా ఆందోళనకు గురికాకుండా సంయమనం పాటించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు మనకు అండగా ఉంటామని హామీ ఇచ్చి,మేనిఫెస్టో లో పొందుపరిచిన అమలు చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన కూడా ఇంటర్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటి వరకూ జీతాలు లేక అవస్థలు పడుతున్నామని,కుటుంబ పోషణ భారంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా 42 వేల నెల వేతనం ఇవ్వాలని,11 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా ఆలోచించి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల కు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మంత్రులను భట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పొన్నం ప్రభాకర్,దామోదర రాజనర్సింహ, సీతక్క,కొండ సురేఖ,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వంటి ముఖ్యులను గాంధీ భవన్ లో కలిసి విన్నవించు కోవడం జరిగిందన్నారు.కోదండరాం,తీన్మార్ మల్లన్న వంటి వారి సలహా మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ న్యూమరి పోస్టులు క్రియేట్ చేసి పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల జీవితాలు కాపాడాలని కోరారు.ఈ సమావేశం లో అతిథి అధ్యాపకులు స్రవంతి,సతీష్,రాజు,దేవేందర్, ఇస్సాక్,బల్గూరు రాజు,వసీమా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ చేసిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: నవంబర్ :06

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎర్త్ డ్యాం వద్ద ప్రభుత్వం నుంచి ఉచిత చేప పిల్లల పంపిణీ చేసిన నాగార్జున సాగర్ శాసన సభ్యులు శ కుందూరు జయ వీర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేసిన. వాకిటి అనంతరెడ్డి.



వలిగొండ నవంబర్ 6 ప్రజా గొంతుక. ప్రతినిధి.

వలిగొండ మండలంలోని ఆరూరు గ్రామానికి చెందిన సారగండ్ల నవీన్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి. బుధవారం. 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ..బుర నరసింహ యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి సురేష్ , దామెర అంజయ్య, పరమేశ యూత్ అధ్యక్షులు రేఖ మచ్చ గిరి ఎర్ర సాయి మాటూరు సాయి %శీ%నిమ్మల గుట్ట చిలకమర్రి శ్రీనివాస్ చారి బండి రవి బుర్ర శ్రీకర్ బోగారం ఎల్లయ్య క్యాదరి నరేష్ బుర్ర శివ తదితరులు పాల్గొన్నారు..

## ఆర్థిక సహాయం అందజేసిన చిట్టేడి. జనార్ధన్ రెడ్డి

వలిగొండ నవంబర్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని అరూరు గ్రామానికి చెందిన.సారగండ్ల నవీన్ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న. మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ. సీనియర్ నాయకులు. చిట్టి డి జనార్ధన్ రెడ్డి బుధవారం. వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వలిగొండ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాజీ సర్పంచ్ జిలకర దానయ్ కాంగ్రెస్ నాయకులు బండి రవికుమార్ మత్స్య కార్మిక సంఘం నిమ్మల రవికుమార్ మాజీ ఎంపిటిసి బైక్ నీ ముత్యాలు మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య కసిర బోయిన లింగయ్య జాడ నవీన్ నిమ్మల బిక్షం ఎర్ర గుట్ట వెరుపుల అబ్బయ్య నిమ్మల స్వామి బోగారం మైపాల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే .కుంభం

వలిగొండ నవంబర్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలో బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యూల్ వెంకటేశ్వర సాయి జిన్నింగ్ పత్తి మిల్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కంకల కిష్టయ్య యుగంధర్ రెడ్డి .పబ్బు ఉపేందర్ బోస్.శివశంత్ రెడ్డి చెరుకు శివయ్య శ్రీధర్ రెడ్డి బెల్దే నగేష్.గరిసె రవి ఎలిమినేటి సత్యనారాయణ. పులగుర్ల లింగారెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామం లో బూడిద దేవేందర్ రెడ్డి కుమారుడు కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామంలోని రెండు అంగన్వాడి సెంటర్లకు ఫ్యాన్లు టేబుల్ చైర్స్ ఆట వస్తువులు చిన్నపిల్లలకు పలకలు మొదలగునవి ఇవ్వడం జరిగినది. యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ మా అబ్బాయి కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా అంగన్వాడి సెంటర్లకు మావంతుగా సహాయం చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఏమైనా అవసరం ఉన్నట్లయితే మా వంతు సహాయం గా చేస్తామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ జీఎం బూడిద యుగంధర్ రెడ్డి మోహన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి దోనూరి జంగారెడ్డి తోర్పునూరి బాలరాజ్ వినుకొండ ఉపేంద్ర చారి ఇమ్రాన్ ఖాన్ దోనూరి కొండల్ రెడ్డి కొండ భారతయ్య కొండ విజయకుమార్ పందుల భరత్ ఏచూరి నరసింహా సుక్క యాదగిరి బాబు శంకర్ వడ్డేపల్లి రవి పులిగిల్ల లక్ష్మణాచారి బొడ్డుపల్లి మల్లేష్ శిలివేరు రమేష్ రేవెల్లి సత్యనారాయణ కోయిగూర రాజేష్ పులిగిళ్ళ శ్రీనివాస్ అంగన్ వాడి టీచర్స్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ



ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ నవంబర్ 6

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని చౌదర్ పల్లి, మంగంపేట,మొకర్లాబాద్,జూలపల్లి, దేశాయి పల్లి, గ్రామాలలో బుధవారం ఐకెపి ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేయం.నారాయణ,మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు ముకుందం, మండల వ్యవసాయ అధికారి నరేందర్ ఏఈఓ నికిత, ఏపిఎం సునీత, సిసి ఇందిరా, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేయం.నారాయణ అన్నారు.రైతుల భాగస్వామ్యం, ఆశీస్సులతోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని చెప్పారు. ఏ గ్రేడ్ వడ్లకు రూ/- 2 320, బి గ్రేడ్ కు రూ/-2,300 అదనంగా సన్న వడ్లకు అదనంగా 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.



## ఆగి ఉన్న లారీని కొట్టిన టీవీఎస్ మోటర్ మిషన్ భగీరథ కార్మికుల మృతి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 06:

ఆగి ఉన్న లారీని బైకు ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన శివంపేటలో జరిగింది. మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామ శివారులోని ఆగి ఉన్న లారీని టీవీఎస్ వెహికల్ వాహనం ఢీ కొట్టింది. ప్రమాదంలో శ్రీనివాస్ అనే మిషన్ భగీరథ కార్మికుడు గాయాల పాలయ్యాడు. స్థానికులు ఆసుపత్రి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక శివంపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## నూతన ఎస్ఐ మధును మర్యాదపూర్వకంగా కలిసిన గోపాల్ రెడ్డి ..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

గుర్రంపోడు మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పసుపులేటి మధు కుమార్ ను బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సైదిరెడ్డి వేముల యాదయ్య నల్ల శ్రీరాములు నందు తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ డిపో నుండిపంచారామ క్షేత్రం దర్శనం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: మిర్యాలగూడ:నల్లగొండ జిల్లా: నవంబర్:06

నల్లగొండ జిల్లా 03/11/2024 మిర్యాలగూడ డిపో నుండి మొదటి కార్తీక సోమవారం పంచారామము క్షేత్రము దర్శించుకోవడం జరిగినది.రెండవ కార్తీక సోమవారం పదో తారీకు 10/11/2024 బస్సు బయలుదేరుతుంది ఆసక్తి గల భక్తులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరని మనవి.మిర్యాలగూడ డిపో

## నూతన గృహప్రవేశం



ప్రజా గొంతుక సూర్యుడు నవంబరు 6 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త దొడ్డి సుధాకర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ .అనంతరం ఎమ్మెల్యే ఇంటి యజమాని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, %ూూజం% చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జాని యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, వడ్త్య దేవేందర్ నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి,యువ నాయకులు సుభాష్ నాయక్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి సీఈవో మాధురి షా ఆకస్మిక తనిఖీ...

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట//.



సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా బొమ్మకూర్ గ్రామాన్ని జెడ్పి సిఇ ఓ మాధురి షా ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామాలకు కేటాయించబడిన సర్వేయర్స్ (%వఅబఎవతీఖ్శతీం%) సూపర్వైజర్లు ఇంటింటికి తిరిగి సర్వే చేయాలని మండల పరిధిలో గల 5850 ఇండ్లకు గాను 41 %వఅబఎవతీఖ్శతీం% మరియు నలుగురు సూపర్వైజర్ లను కేటాయించడం జరిగిందని,సమయానుసారంగా సర్వే పూర్తి చేయాలను సూచించారు.ఈ కార్యక్రమంలో నర్మెట తహసిల్దార్ ఎంపీడీవో బొమ్మకూర్ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పల్లెటి లక్ష్మణ్ మాదిగ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ గా పల్లెటి లక్ష్మణ్ ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ బుధవారం నియామక పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర సదస్సు హైదరాబాద్ సుప్రభాత హెూటల్లో ఏర్పాటు చేసిన సదస్సులో సూర్యాపేట జిల్లాకు చెందిన పల్లెటి లక్ష్మణ్ ను మాదిగను రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గంలోకి నూతనంగా యువ నాయకత్వాన్ని తీసుకొని ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. 30 సంవత్సరాలు దండోరా ఉద్యమం లో యువకులు భుజాన వేసుకొని జాతి కోసం జాతి హక్కుల కోసం ఉద్యమం చేశారని పేర్కొన్నారు. నా మీద ఎంతో నమ్మకంతో నన్ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర పొలిటి బ్యూరో కోర్ కమిటీ సభ్యులకు రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగల హక్కుల కై వారి యొక్క సంక్షేమానికి సంఘం ఏ పిలుపునిచ్చిన ముందుంటానని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెటి లక్ష్మణ్ మాదిగ పేర్కొన్నారు.

# చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నూతన కన్వీనర్ గా దొడ్డి తాతారావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

బిఆర్ఎస్ పార్టీ కో కన్వీనర్ గా అయినవోలు పవన్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నూతన కన్వీనర్ కో కన్వీనర్ గా దొడ్డి తాతారావు అయినవోలు పవన్ కుమార్ లను నియమించడం పట్ల చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా దొడ్డి తాతారావు అయినవోలు పవన్ కుమార్లు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ కమిటీని ఏర్పాటు చేసి పార్టీ బలోపే తనికి కృషి చేస్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని పటిష్ట పరిచి కార్యకర్తలను సైనికులుగా తయారు చేస్తామని పార్టీ నాయకులకు కార్యకర్తల కు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా పాటు పడతామని నూతనంగా నియమించబడిన చర్ల పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ తెలియజేశారు మా మీద ఎంతో నమ్మకంతో పార్టీ బాధ్యతలు మాకు అప్పగించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు కి మరియు భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కి మానె రామకృష్ణ కి మరియు చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# గుండ్ల చెరువులో చేప పిల్లలను పంపిణీ.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



బుధవారం రోజు ఆబాది జమ్మికుంట గుండ్ల చెరువులో చేప పిల్లలను కలిపే కార్యక్రమంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ గత లో టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని మాట్లాడుతున్న సందర్భంగా దేశిని స్వప్నకోటితో పాటు కాంగ్రెస్ లీడర్ లందరూ అడ్డుకొని మరి టిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూములు ఎందుకు ఇవ్వలేదు దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇవ్వలేదు ఇంటికో ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు దళిత బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదు బీసీ బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించడం జరిగింది. ఇది ప్రభుత్వ కార్యక్రమము టీఆర్ఎస్ పార్టీ ప్రోగ్రాం కాదు అని అడ్డుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులందరికీ న్యాయం జరిగే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణాశాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో పాటు హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి ప్రజలందరికీ న్యాయం జరిగేలాగా చేస్తున్న సందర్భంగా ఇంత మంచి పనులు చేస్తుంటే ఓర్వలేని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ప్రతిసారి విమర్శించడమే పనిగా పెట్టుకున్నట్టు మాట్లాడుతున్నాడు ఇంకోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పైన అధికార కార్యక్రమంలో మాట్లాడితే సహించబోమని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న. సుంకరి రమేష్ పట్టణ అధ్యక్షులు గౌరవ కౌన్సిలర్లు స్వరూప శ్రీహరి. పిట్టల శ్వేత రమేష్. శ్రీపతి నరేష్. పొనగంటి సారంగం. పొనగంటి రాము. కుదాడి రాజన్న. దిడ్డి రాము. రావికంటి రాజు. గుల్లి పుల్లమ్మ కాంగ్రెస్ నాయకులు గంగారం మహేష్ ముదిరాజ్ సహకార సంఘం జిల్లా కార్యదర్శి రాకేష్ ఎండి సలీం ముద్దమల్ల రవి అజయ్ లింగారావు వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమకారులు గుర్తుకు రావడం లేదా.?

సంగిశెట్టి క్రిస్టఫర్. యాదాద్రి భువనగిరి నవంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీలలో ఉద్యమకారులను గుర్తిస్తామని చెప్పి నేటికీ సంవత్సరం దగ్గరగా వస్తున్న ఉద్యమకారుల ఊసే ఎత్తడం లేదని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టోఫర్ ఆవేదన వ్యక్తం చేశారు ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ త్యాగాల పునాదులతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని ఆయన ప్రశ్నించారు.ఝూర?ండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి పెన్షన్ సౌకర్యం కల్పించిందని మరి మన ప్రభుత్వం వచ్చి కూడా సంవత్సరం దగ్గర వచ్చిందని ఎందుకు ఆలస్యం జరుగుతుందో అర్థం కావడం లేదని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారులకు నమ్మకం ఉన్నదని ఆ నమ్మకం నిలబెట్టుకోవాలన్నారు ప్రజా పాలన కార్యక్రమంలో ఉద్యమకారులు వారి వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు వెంటనే వాటిని పరిశీలించి అమలు చేయాలని ఆయన అన్నారు.వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీ 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలం మిగతా రాయితీలు కల్పించి వెంటనే అమలు చేయాలన్నారు.

# బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఏం బాలయ్య

ఘనంగా సన్మానించిన సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రా గిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. యాదగిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మండలం నుంచి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఏం బాలయ్య గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రా గిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. యాదగిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ పాల్గొని బాలయ్యకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంలో ఏం బాలయ్య మాట్లాడుతూ, “రాజకీయంగా, ప్రభుత్వ పరంగా బీసీలకు రావలసిన హక్కులను కాపాడేందుకు నేను ఎల్లప్పుడూ ముందుంటాను. వారి సమస్యలను పరిష్కరించేందుకు సదా అందుబాటులో ఉంటాను. నన్ను ఈ స్థాయిలో ఎన్నుకున్నందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు” అని పేర్కొన్నారు.

# ఏజెన్సీలో చట్టాలు అనేవి భూస్వాముల చుట్టాలుగా మారాయి.ముసలి సతీష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గోదారి పక్కనే ఉన్న కోరే గడ్డ భూములు మొత్తం భూస్వాముల చేతుల్లో ఉన్నాయని అవి ఆదివాసి ప్రజలకు పంచాలని చర్ల తాసిల్దారు శ్రీనివాస్ కి వినతి పత్రం అందించడం జరిగింది చర్ల మండలంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు నిర్వహించడం జరిగింది ధర్నా కు ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ జిల్లా నాయకులు గొంది ముయన్న అధ్యక్షత వహించగా ముసలి సతీష్ మాట్లాడుతూ ఈ దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్న ఆదివాసి హక్కులని కాలరాస్తూ పీసా,1/70 యాక్ట్ లను తుంగలో తొక్కుతూ ఇక్కడే పుట్టి పెరిగిన ఆదివాసీల్ని పక్కకు నెడుతూ భూస్వాముల చేతుల్లోకి తరలిస్తున్నారని అట్టి భూములను ఇవ్వమని అడిగిన చట్టాలు వర్తింప చేయండి అని చెప్పిన పాలకులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. దండుపేట కొత్తపల్లి లింగాపురం కొంపల్లి సి కొత్తూరు ఆనంద కాలనీ కత్తి గూడెం ఆదివాసీ ప్రజలు ఎన్నో ఏళ్లుగా కూడు గూడు నోచుకోకుండా భూస్వాముల చేతుల్లో వెట్టిచాకిరి చేస్తూ జీవితం సాగిస్తున్న ఆదివాసీలకు ఇక్కడ భూములు లేవు గాని ఎక్కడ నుంచో వచ్చిన భూస్వాములకు వేల ఎకరాలు ఎలా వచ్చాయో తెలపాలని వారు అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో కూడా ఆదివాసుల కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నప్పటికీ అవి ఉన్నోడికి చుట్టాలుగా మార్చుకుంటున్నారు తప్పితే నిజమైన ఆదివాసీలకు న్యాయం జరగడంలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తక్షణమే భూస్వాముల చేతుల్లో ఉన్న భూములను ఆదివాసి ప్రజలకు పంచాలని లేకుంటే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివాసి ప్రజలకు పంచుతామని ఆయన పిలుపునిచ్చారు.

# కొనుకోలు కేంద్ద్రాలలో ధాన్యం కోనేది ఎప్పుడు.?

అలంకరణ కోసమే కేంద్రాలు ప్రారంభించారు. మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. మహేందర్ రెడ్డి.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 6 :



అలంకరణ కోసం మాత్రమే జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు ప్రజా ప్రతినిధులు శైలి ఉందని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. మహేందర్ రెడ్డి విమర్శించారు. బుధవారం శివ్వంపేట స్థానిక విలేకరలతో మాట్లాడుతూ శివంపేట మండలం లోని వివిధ గ్రామాలలో ఇంకా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని, ప్రారంభించిన చోట అలంకారప్రాయంగా కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారుగా నెలరోజులుగా కొనుగోలు కేంద్రాలకు రైతులు వడ్లు తీసుకొచ్చిన నేటివరకు సెంటర్లలో వడ్లు కొనకపోవడం సిగ్గుచేటని మండిపడారు. రైతులు దూకి దుని, పంట పండించి కలలా వద్దకు తెచ్చిన కొనుగోలు కాకపోవడంతో వడ్లకు కావాలి కాయలేక ఇబ్బందులు ఎదురకొంటున్నారని అన్నారు. ఒకవైపు వర్షాలు కురిసిన్నపుడు కలలో కొవ్వతులు వేసుకొని ఒకొక్క గింజను కాపాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వర్షంలో తడిసిన ధన్యని ఇప్పటికే 2,3 సార్లు ఎండ పెట్టిన రైతు కలలో కాంతి లేకుండపోయిందని గుర్తుచేసారు. మరోవైపు నెల రోజులుగా వడ్లు ఎండపోయడం కోసం తెచ్చిన టాపర్ల కిరాయిలు తడిసి మోపడవుతున్న ప్రభుత్వం మాత్రం ఆర్భాటంగా కేంద్రాలలో ఫొటోలు దిగరే తప్ప ఎక్కడ ఒక గింజ కొనుగోలు చేయకపోవడం సరైనది కాదని అన్నారు. 2, 3 రోజులలో జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొన్నని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో పెద్ద ఎత్తున్న ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటి పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు 6 నవంబర్ 2024 బుధవారం రోజున,సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలపై అవగాహన సదస్సును రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ మమత సైబర్ క్రైమ్ జరిగే విధానం గురించి విద్యార్థిని,విద్యార్థులకు తెలుపుతూ ఏదైనా సైబర్ ఉచ్చులో చిక్కుకోకూడదని జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు సైబర్ క్రైమ్ జరిగినట్లయితే 1930 ఫిర్యాదు చేయాలని తెలియజేశారు సీఐ మన్మధ కుమార్ మరియు ఎస్సై యాదగిరి పాల్గొని సమాజంలో నిత్యం జరుగుతున్నటువంటి అరాచకాలు,మరియు విచ్చలవిడిగా మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న యువత గురించి ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో 100 కు ఫోన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని అవగాహన సదస్సు తమపాఠశాలలో నిర్వహించినందుకు పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిద్రమత్తు వీడండి రోడ్ల రిపేర్లు చేయండి-

## ఆర్%బీ రివ్యూలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ నవంబర్:06



వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రిపేర్లు చేయకుండా మీనమేషాలు లెక్కించడం ఏంటి...?మాటలు కాదు%-%రిజల్ట్ కావాలి..మీరేమో ప్రతీ రివ్యూలో రోడ్లు బావున్నాయని చెబుతారు..ప్రజలు రోడ్లు బాలేవంటున్నారు..క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారా..స్టేట్ రోడ్స్ అధికారులపై సీరియస్ అయిన మంత్రి..ప్యాచ్ వర్క్ లు చేయడానికి ఇంత ఆలస్యం ఎందుకు అవుతుంది..మనం ప్రజల కోసం పనిచేస్తున్నామన్న స్పృహ ఉండాలి..పార్ట్ హెూల్స్ నింపకుండా ఏం చేస్తున్నారు..ప్రతీవారం రివ్యూ చేయండని స్పెషల్ ఛీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్,స్పెషల్ సెక్రెటరీ శ్రీమతి దాసరి హరిచందనకు ఆదేశం..

## డ్రగ్స్, గంజాయి మరియు బెట్టింగ్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్
ప్రతినిధి:నల్లగొండ
నవంబర్:06



చిన్న వయసులో ఉన్న విద్యార్థుల జీవితాలు అగం ఔతునాయి పట్టణ ప్రాంతలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రభావం చూపుతున్న వైనం.పైసల కోసం కుట్టుంబ సభ్యులని ఇబ్బంది పెడుతున్నారు లేదా అప్పులు చేస్తున్నారు .బెట్టింగ్ ఆప్ లని వెంటనే బ్యాన్ చేయాలి .వీటిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని అరికట్టాలి అని నా మనవి.పాల్తి శంకర్ నాయక్ నాగార్జున సాగర్ బీజేపీ నియోజకవర్గ నాయకులు

## హిందూ సంఘాల పిలుపుతో శంషాబాద్ బంద్ ర్యాలీలో పాల్గొన్న

శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ శంషాబాద్ లో బంద్ కు మద్దతు తెలిపిన శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా,



శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ కాలనీలో గల హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటనతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ సంఘాలు, రాజకీయ నాయకులు ఈ ఘటనను వ్యతిరేకిస్తూ అక్కడికి చేరుకుని నిరసన తెలిపారు. విశ్వహిందూ పరిషత్ ఈ ఘటనను ఖండిస్తూ బుధవారం శంషాబాద్ బంద్‌కు పిలుపునిచ్చింది.ఈ పిలుపుకు స్పందించి బుధవారం రోజున శంషాబాద్ బస్టాండ్ నుండి ప్రారంభమైన ర్యాలీలో వందలాది హిందూ బంధువులు పాల్గొన్నారు. జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించగా, ఈ ర్యాలీకి మద్దతుగా శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్,ముదిరాజ్ సంఘం నాయకులు కూడా పాల్గొన్నారు.పోలీసులు ర్యాలీ సమయంలో ఎలాంటి



అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. విహెచ్పి మరియు బజరంగ్ దళ్ పిలుపు మేరకు శంషాబాద్ లోని దుకాణదారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేశారు.అధ్యక్షుడు మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ, “మంగళవారం ఎయిర్‌పోర్ట్ కాలనీలో నవగ్రహాలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ దాడికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. తరచూ హిందూ దేవాలయాలపై ఇలాంటి దాడులు జరుగుతుండటంతో, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని” ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## జన్మదిన సందర్భంగా అంగన్వాడి సెంటర్లలో చైర్స్ టేబుల్స్ అందజేత



ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామం లో బూడిద దేవేందర్ రెడ్డి కుమారుడు సాయి కిరణ్ రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామంలోని రెండు అంగన్వాడి సెంటర్లకు ఫ్యాన్లు టేబుల్ చైర్స్ ఆట వస్తువులు చిన్నపిల్లలకు పలకలు మొదలగునవి ఇవ్వడం జరిగినది. యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ మా అబ్బాయి సాయి కిరణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా అంగన్వాడి సెంటర్లకు మావంతుగా సహాయం చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఏమైనా అవసరం ఉన్నట్లయితే మా వంతు సహాయం చేస్తామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బూడిద యుగంధర్ రెడ్డి మోహన్ రెడ్డి సుదర్శన్ రెడ్డి గ్రామ పెద్దలు అంగన్ వాడి టీచర్స్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం.
ప్రజా గొంతుక న్యూస్ / బోనకల్ ప్రతినిధి. మంద అశోక్







ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వం నమోదు చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పిలుపునిచ్చారు. బోనకల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ గావించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలన ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ తో పాటు మరణించిన వారికి తక్షణసాయంగా పదివేల రూపాయలు పార్టీ ప్రకటించినట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రధాన ప్రతిపక్షంగా టిడిపి ఉండబోతుందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జిల్లా నాయకులు భాగం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం సభ్యత్వ నమోదులో ముందంజలో ఉండాలని గ్రామస్థాయి నుంచి సభ్యత్వ నమోదుకు ప్రణాళిక రూపొందించి దానికనుగుణంగా పనిచేయాలని అన్నారు. జిల్లా కన్వీనర్ గా రెండోసారి ఎన్నికైన రామనాథం ను బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువా తో ఘనంగా సన్మానించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శుభ సూచకంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మైనేని రవికుమార్ తూము పురుషోత్తం రావూరి మంగయ్య బంధం హుస్సేన్ మామిళ్ళ నరసింహారావు మండేపూడి గోర్కే పారా వెంకటేశ్వరరావు ఎస్ కె ఖాసిం మండెపూడి మోహన్ రావు, బొగ్గవరపు రామచంద్రయ్య, పులగం హనుమంతరావు కంచేటి వెంకటేశ్వర్లు ఏనుగు శంకర్రావు ఏనుగు రంగా బంధం అనిల్ సాదినేని సీతారామకృష్ణ బంధం అనిల్ కొమ్మినేని సైదయ్య,తూటి పల్లి శ్రీను, చిత్రాల వెంకటేశ్వర్లు రాచ బంటి నవీన్ చావ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ నీట మునిగి మహిళా మృతి...

ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట)





ప్రమాదవశాత్తూ కుంటలో మునిగి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...పాపన్నపేట గ్రామానికి చెందిన ఉప్పరి భవాని(36) కొన్నేళ్లుగా మండల పరిధిలోని లక్ష్మీనగర్ లో కూలీ పనులు చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు.భవాని ఈ నెల 4న ఇంటి నుండి బయటకు వెళ్ళింది.గ్రామ శివారులో ఉన్న కొత్తకుంట వద్ద బట్టలు ఉతికేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందింది.తిరిగి ఇంటికి రాకపోయేసరికి భవాని అపుడపుడు గాంధీ ఆస్పత్రికి వెళ్లి అక్కడే ఉండి మందులు తీసుకొని వచ్చేది.దీంతో ఆస్పత్రికి వెళ్ళిందేమో అనుకున్నారు.బుధవారం ఉదయం గ్రామ శివారులోనీ కొత్తకుంట వద్ద నీటిలో మహిళా మృతదేహం అటుగా వెళ్లిన వారికి కనిపించింది.వారు పోలీసులకు సమాచారం అందించారు.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు.భవానిగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.మృతురాలి అన్న నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అర్హులైన లబ్ధిదారులకు పాడి పశువుల పంపిణీకి చర్యలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..
ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్
ప్రతినిధి. మంద అశోక్



ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు, స్థానిక యువత లైబ్రరీ వినియోగించుకునేలా చూడాలి..మధిర నియోజకవర్గం ముదిగొండ మండల కేంద్రంలో ఇందిరా మహిళా డెయిరీ చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన లైబ్రరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్..ఇందిరా మహిళా డైరీ ఏర్పాటులో భాగంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి పాడి పశు వులను సంబంధిత కార్పొరేషన్ల ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్ మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ మహిళా డెయిరీ చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు చేసే స్థలం వెంటనే స్వాధీనంలోకి తీసుకొని ప్రహరీ గోడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముదిగొండ మండల పరిధిలో చిల్లింగ్ యూనిట్ సంబంధించి 5 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాల సేకరణ కేంద్రానికి కనీసం 10 మంది పాడి రైతులను ట్యాగ్ చేయాలని అన్నారు. పాడి పశువులను పంపిణీ చేసేందుకు మహిళా సంఘాల సభ్యులలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాడి పశువుల అంశంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించాలని, ప్రస్తుతం ఒకటి, రెండు పశువులు ఉన్న వారికి మరో రెండు పాడి పశువులు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల పంపిణీ కోసం లబ్ధిదారులను గుర్తించిన తర్వాత వారికి సంబంధిత కార్పొరేషన్ల (ఎస్సీ, బీసీ, ఎస్టీ) ద్వారా రుణం మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం ముదిగొండ మండలంలో ఉన్న గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. లైబ్రరీలో అందుబాటులో ఉన్న పుస్తకాలు ఎంతమంది పాఠకులు ప్రతి రోజు గ్రంథాలయానికి వస్తున్నారు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులు హాజరవుతున్నారా వారికి స్టడీ మెటీరియల్ అందించారా మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీలో పుస్తకాల రిజిస్టర్ పుస్తకాల లెండింగ్ రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయాన్ని ప్రతి రోజు తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, దీని నిర్వహణ బాధ్యతలలో స్థానిక యువతను భాగస్వామ్యం చేయాలని, ముదిగొండలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఈ లైబ్రరీ వినియోగించుకునేలా చూడాలని, గ్రంథాలయం మరమ్మత్తుల కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిటీడబ్ల్యూఓ విజయలక్ష్మీ, ముదిగొండ మండల ఎంపీడీఓ శ్రీధర్ స్వామి తహసీల్దార్ సునీత ఎలిజబెత్ లైబ్రేరియన్ శ్రీనివాస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ ఐ మధు ను మర్యాదపూర్వకంగా కలిసిన రవికుమార్..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..

గుర్రంపోడు మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పసుపులేటి మధు కుమార్ ను బుధవారం మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో మాజీ సర్పంచులు రావులపాటి భాస్కర్,,షేక్ సయ్యద్ మియా,ఎరుకల రామలింగం,తిరుగుడు లింగారెడ్డి,బల్గూరి నగేష్, గుండెబోయిన కిరణ్ కుమార్ ,షేక్ ఉమర్,బొల్లు శ్రీనివాస్ రెడ్డి,కట్టేబోయిన విజయ్ కుమార్, షేక్ మాదార్షు, అయితరాజు జానయ్య,బుషిపాక శ్రీను, విష్ణు,సైదామియా తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ శ్రీమతి దావ వసంత సురేష్ మాట్లాడుతూజిచెమటోడ్చి పండించిన పంటను అమ్ముకునే సమయంలో రైతన్నకు ఎలాంటి కష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం,అధికారులదే.తెలంగాణ రాష్ట్రంలో ఈ 11 నెలల పాలన ఒక విధ్వంసం.రైతులకు విధిలేని పరిస్థితుల్లో ధాన్యాన్ని దళారులకు అమ్మే పరిస్థితి తెచ్చి రైతు కన్నీటికి కారణమైంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి కష్టం కలగకుండా,వారికి అండగా నిలిచి కొనుగోలు జరిపిన ఘనత కేసీఆర్ సర్కార్ దేకానీ 11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలన చుసిన రైతులు కన్నెర్రా జేసీ,కాలదన్నిన పరిస్థితి కనిపిస్తుందిఅధికారంలోకి వస్తే వరికి మద్దతూ ధరతో పాటు బోనస్ కల్పిస్తాం అని పేర్కొన్న రేవంత్ రెడ్డి,నేడు సీఎం అయ్యాక సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని రైతుల ఆశలపై నీళ్లు చల్లారుబోనస్ ప్రకటన,రైతు బంధు పెంపు, రుణమాఫీ,కౌలు రైతుల సహాయం కోసం ఎలాంటి అర్జీలు రైతులు పెట్టలేదన్నారుబోనస్ అంశంలో సీఎం రేవంత్ రెడ్డి ది రెండు నాలుకల ధోరణి.సీఎం స్థాయిలో ఇచ్చిన ఆయన మాటలకు ఆయనకే విలువ లేదు ప్రభుత్వం పనితీరుతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్న పరిస్థితిరైతు బోనస్ అన్న ప్రభుత్వం నమ్మిన రైతు కి బోగస్ ప్రభుత్వం అయ్యిందిఆరు గాలం కష్టపడి పండించిన పంటను రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే తూకం వెయ్యాలి రైతులకు ఇబ్బంది కలిగిస్తే బీఆరెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి చివరి గింజ కొనే వరకు రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటదిఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు స్పందన,మాజీ ఎఎంసి చైర్మన్ మారంపెల్లి రాణిసాయికుమార్,రాయికల్ పట్టణ అధ్యక్షుడు అనిల్,బిఆర్ఎస్ నాయకులు నారాయణ గౌడ్,రాజేందర్ గౌడ్,కొల్లూరి వేణు,రొట్టె శ్రీను,రుక్కు,శ్రీనివాస్ గౌడ్,మండల సమన్వయ కమిటీ సభ్యులు బర్కం మల్లేష్,కంటే గంగారాం,కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి,సాయి కుమార్ మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం

## రెండవ సెంటర్ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో మదర్ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ యొక్క శిబిరాన్ని ఆదిమహావిష్ణువు దేవాలయ చైర్మన్ పరకాంతం జంగారెడ్డి , ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ బొజ్జ సంధ్యారెడ్డి ప్రారంభించారు. సంధ్యా రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వశక్తిగా ఎదిగాలని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆమె కోరారు. ఈ యొక్క ఉచిత టైలరింగ్ శిక్షణ ద్వార మహిళల జీవితాలలో కొంతైనా మార్పు రావాలని ఆమె ఆశించారు. అదేవిధంగా నరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ ఇంటికి దీపం ఇల్లాలు అని ఏ విధంగా అయితే అన్నారో అదేవిధంగా మహిళలందరూ సమాజానికి దీపం లాగ ప్రతి మహిళ జీవితం లో కుటుంబంలో వెలుగును చూడాలని ఆయన కోరారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరని ఆయన అన్నారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నటువంటి ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని ప్రతి మహిళ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బొమ్మ మైసయ్య జక్క సుధాకర్ రెడ్డి పన్నాల రాజు రెడ్డి కోఆర్డినేటర్స్ మెర్గు మంజుల చాడ రమ్య గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వ విలువలకూడిన ఉన్నత వృత్తి...వైద్య వృత్తి

వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని ........
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



మానవత్వ విలువలకూడిన ఉన్నత వృత్తి...వైద్య వృత్తి – వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని వైద్య విద్యా మానవత్వ విలువలతో కూడిన ఉన్నత వృత్తి అనీ ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందినిఅన్నారు.మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం వైద్యకళాశాల లో ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సర నూతన విద్యార్థులు వారి విద్యార్థుల తల్లిదండ్రుల,కళాశాల బోధన సిబ్బంది పరిచయ సమావేశంలోనిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని మాట్లాడుతూ క్రమశిక్షణ,పట్టుదల,నిజాయతీతో వైద్య విద్యా ను అభ్యసించి భవిష్యత్తు లో మానవత్వ విలువలు,కల్పనత్వం వైద్య వృత్తిలో నిష్ణాతులవ్వాలని ఆకాంక్షంచారు. అహ్లాద వాతావరణం గల వనపర్తి వైద్య కశాశాలలో సీటు సాధించడం అదృష్టంగా భావించాలన్నారు.గాంధీ,ఉస్మానియా వంటి పేరు మోసిన కళాశాలలో తమకు సీటు రాలేదని దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు.2022 సంవత్సరం లో ప్రారంభమైన వనపర్తి వైద్య కశాశాల నేషనల్ మెడికల్ కౌన్సిల్ చే వరుసగా గుర్తింపు పొందిందని,వైద్య విద్యకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.గత మూడు సంవత్సరాలుగా దేశం నలుమూలల వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమం లో వనపర్తి ప్రభుత్వ జిల్లా అసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రంగా రావు,ఆనాటమి హెచ్ఓడి,వైస్ ప్రిన్సిపల్ రోహిణి దేవి,కళాశాల ప్రొఫెసర్ లు,విద్యార్థులు,విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి సహాయం చేసిన పెరుమాండ్ల సురేష్

ప్రజా గొంతుక,/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పెరుమాళ్ళ రమేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భార్య, ఇద్దరు పిల్లలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ బాధాకర పరిస్థితిని గమనించిన తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ బీఈడి ., శతాబ్ది టౌన్ షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డిని ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయవలసిందిగా కోరారు.తక్షణమే స్పందించిన శ్రీనివాస్ రెడ్డి గారి ప్రోత్సాహంతో సురేష్ గారు మృతుడి కుటుంబానికి 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి, మరింత నిబద్ధతతో వారికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల వాసు, నారాయణ, సాయిబాబా, అశ్వ శ్రీను, మైసయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీవీఆర్ అంటే అర్థం ఏంటో తెలుసా?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





సినీ ప్రియులకు పివిఆర్ అంటే పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు.పివిఆర్లో కి వెళ్తే చిన్నారుల నుంచి పెద్దవారి వరకు ఎంజాయ్ చేయవచ్చు.అయితే అసలు పీవీఆర్ అంటే అర్థం ఏంటో తెలుసా?సినీ ప్రియులకు పివిఆర్ అంటే పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు.సిటీల్లో ఉండే యువత శనివారం,ఆదివారం వచ్చిందంటే చాలు మాల్స్, మల్టీప్లెక్స్‌లోనే ఎక్కువ సమయం గడుపుతారు.పివిఆర్ లోకి వెళ్తే చిన్నారుల నుంచి పెద్దవారి వరకు ఎంజాయ్ చేయవచ్చు.అసలు పివిఆర్ అంటే అర్థం ఏంటో తెలుసా?పివిఆర్ అంటే 'ప్రియా విలేజ్ రోడ్‌షో' అని అర్థం. భారతదేశంలో మల్టీప్లెక్స్‌లను తొలిసారిగా పరిచయం చేసిన భారతీయ మల్టీప్లెక్స్ నెట్‌వర్క్. ప్రియా ఎగ్జిబిటర్స్, విలేజ్ రోడ్‌షో జాయింట్ వెంచర్ ఫలితంగా ఈ కంపెనీ ఏర్పడింది.పివిఆర్ తన మొదటి మల్టీప్లెక్స్ సినిమాని 1997లో న్యూఢిల్లీలోని వసంత్ విహార్‌లో ప్రారంభించింది. అప్పటి నుంచే దేశీయంగా పివిఆర్ తన సత్తా చూపడం మొదలుపెట్టింది. ప్రస్తుతం పివిఆర్ అంటే తెలియని వారు అంటూ ఎవరూ ఉంటరు.ప్రస్తుతం పివిఆర్ భారతదేశంలో అతిపెద్ద థియేటర్ నెట్‌వర్క్. డిసెంబర్ 2023 నాటికి,పివిఆర్ ఇనోక్స్ భారతదేశం, శ్రీలంకలోని 114 నగరాల్లోని 359 ప్రాపర్టీలలో 1747 స్క్రీన్‌లను కలిగి ఉంది.ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నైతో సహ భారతదేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో పివిఆర్ ఉంది.పివిఆర్ అజయ్ బిజ్లీ యజమానిగా ఉన్నారు. అతని తండ్రి 1978లో కంపెనీని స్థాపించారు.పివిఆర్ దాని సౌకర్యవంతమైన సీట్లు, విస్తృత చలనచిత్ర ఎంపిక, సాంకేతికతలతో ప్రేక్షకులకు మరింత గుర్తుండిపోయే సినిమాటిక్ అనుభవాన్ని అందించడం ద్వారా ఈ సినిమా థియేటర్‌ల కోసం ప్రేక్షకులు బారులు తీరుతున్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి

## తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం మదనాపురం మండల పరిధిలోని బాలకిష్టాపూర్, ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్, అమరచింత మున్సిపాలిటీ లోని 8 వ వార్డుల్లో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు సర్వే చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్ లో సర్వే మొదలు పెట్టాలని, సర్వే గురించి గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలన్నారు. ఎన్యూమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికీ స్టికర్లు వేయాలని సూచించారు. సర్వేలో భాగంగా ఇళ్లకు వేస్తున్న నంబర్లను సరిగా వేయాలన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ లో ఎన్ని బ్లాక్స్ ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా, 31 బ్లాక్స్ ఉన్నాయని, వాటిలో 26 బ్లాక్స్ కి టీచర్లు ఎన్యూమరేటర్లుగా ఉన్నారని మునిసిపల్ కమీషనర్ బదులిచ్చారు. టీచర్లను పాఠశాల సమయం అయిపోయిన తర్వాతే సర్వేలో పాల్గొనాలని సూచించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్ పాషా, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామానికి చెందిన వట్టేల సత్యమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. ఈ విషాదాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, తనవంతుగా మృతురాలి కుటుంబానికి రూ. 6000 ఆర్థిక సాయం అందించారు.అనంతరం, వెంకటపూర్ గ్రామానికి చెందిన బసమోని దుర్గయ్య వృద్ధాప్యంతో మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఉప్పల వెంకటేష్, మరియు మూజీబూర్ రహేమాన్, మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ, రూ. 6000 ఆర్థిక సాయం అందజేశారు.మొత్తం రూ. 12,000 సహాయం అందించిన ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, మస్క వెంకటయ్య, వెంకటయ్య గౌడ్, వద్దే మధు, యాదయ్య, జంగయ్య, పరంధాములు, శ్రీశైలం, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ టీజీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ముదిగొండ ఎల్లేష్ మాదిగ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :



హైదరాబాద్ సుప్రభాత్ హెూటల్లో ఎమ్మార్పీఎస్ టీజీ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన నాయకులతో చర్చించి నూతన కమిటీలను నియమించారు డిండి మండలానికి చెందిన ముదిగొండ ఎల్లేష్ మాదిగని ఎమ్మార్పీఎస్ టీజీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ వారికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేడి పాపయ్య మాట్లాడుతూ ఏలేష్ మాదిగ గతంలో వివిధ సంఘాలలో పనిచేసి మాదిగల కోసం నిరంతరం కష్టపడి మాదిగలను చైతన్యం చేసి ఎంతో గుర్తింపు తెచ్చుకున్నాడని వారికి రాష్ట్ర నాయకత్వంలో చోటు కల్పిస్తున్నామని అందుకని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించామని అన్నారు.రాష్ట్ర కార్యవర్గంలోకి నూతనంగా యువ నాయకత్వాన్ని తీసుకొని ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు 30 సంవత్సరాలు దండోరా ఉద్యమం లో యువకులు భుజాన వేసుకొని జాతి కోసం జాతి హక్కుల కోసం ఉద్యమం చేశారని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా ఏలేష్ మాదిగ మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో నన్ను రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా రాష్ట్ర పొలిటి బ్యూరో కోర్ కమిటీ సభ్యులకు రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు మాదిగ మాదిగ ఉపకులాల హక్కుల కై వారి యొక్క సంక్షేమానికి సంఘం ఏ పిలుపునిచ్చిన ముందుంటానని ఆయన అన్నారు.

# అల్యూమినియం, కాపర్ వైర్ల దొంగతనాలపై చాకచక్యంగా విచారణ – నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**







సైబరాబాద్ సీపీ, డీసీపీ శంషాబాద్, ఆడిషనల్ డీసీపీ షాద్ నగర్, మరియు ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో, అల్యూమినియం వైర్లు, కాపర్ వైర్లు, ఇనుప సామానులు దొంగతనం చేస్తున్న నలుగురు నిందితులను శంషాబాద్, షాద్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో వెంచర్‌లలోని ఎలక్ట్రిక్ పోల్స్ నుంచి అల్యూమినియం, కాపర్ వైర్లు, ఇనుప సామానులను దొంగతనం చేస్తున్న కేసులో, సీసీఎస్ శంషాబాద్ సీఐ పవన్ అండ్ టీం, షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్, డీఐ వెంకటేశ్వర్లు అండ్ టీం ముమ్మరంగా విచారణ జరిపి, నిందితులను పట్టుకున్నారు. నిందితులు:

1. కట్ట శ్రీనివాస్ – పాల్మకుల గ్రామం 2. కాకునూరి శ్రీకాంత్ – పెద్ద తుప్రా గ్రామం 3. బానోత్ రాజు – మహేశ్వరం మండలం, పెద్దమ్మ తండా 4. దిల్వర్ – పాల్మకుల

నిందితుల నుంచి 12,50,000 రూపాయల నగదు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై సైబరాబాద్ పరిధిలోని వేర్వేరు పోలీస్ స్టేషన్లలో మొత్తం 17 కేసులు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ శంషాబాద్ టీం మరియు షాద్ నగర్ పోలీస్ స్టేషన్ టీంను రివార్డులతో సత్కరించడం జరిగింది. ఈ కార్యాచరణలో సీసీఎస్ శంషాబాద్ సీఐ పవన్, ఎస్సై అవినాష్, షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్, డీఐ వెంకటేశ్వర్లు, క్రైమ్ ఎస్సై శరత్ కుమార్, మరియు సిబ్బంది మోహన్, కరుణాకర్, జాకిర్, రాజు, రఫీ, మహేందర్ కుమార్, నవీన్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాన్ని ఎత్తి పడదాం

**నూతన ప్రజాస్వామిక విప్లవానికై పోరాడుదాం మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నుపా భాస్కర్,కల్లూరి కిషోర్ మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ**

**ప్రజా గొంతుక నవంబర్ 6 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి**






అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పాత గుండాలపాడు పంచాయితీ పగడల్ల నగర్ గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో పోడియం వీరస్వామి సంస్కరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ అమరవీరుల సంస్కరణ సభ పార్టీ మండల కమిటీ సభ్యులు కారం వెంకటేష్ అధ్యక్షత ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్,జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కిషోర్,నిమ్మల రాంబాబు ములకలపల్లి,అన్నపూరేడ్డిపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కోర్స రామకృష్ణ పాల్గొని పొడియం వీరస్వామి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. పార్టీ గ్రామ కార్యదర్శి కోంద్రం కృష్ణ అమరవీరుల జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన అమరవీరుల సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూప భాస్కర్,జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్, నిమ్మల రాంబాబు,పార్టీ మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ. ఉన్నతమైనది ప్రాణం–జీవితం తమ జీవితం తమ కోసమే కాకుండా ప్రజల కోసం అత్యున్నతమైన వర్గ పోరాటాల సిద్ధాంతం కమ్యూనిజం కోసం ధారపోసిన త్యాగధనుల చరిత్ర మహోన్నతమైనది దానిని సదా గుర్తు చేసుకోవాలి. వారి త్యాగాన్ని పోరాటాన్ని సిద్ధాంతాన్ని ఎత్తి పట్టుకొని,స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలి,ఎర్రజెండా రెపరెపల్లో పోరాటాల సవ్వడిలో అమరమూర్తుల ఆశల స్వప్నలను వీక్షించాలి. కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలర్పించారు. భారత కమ్యూనిస్టు ఉద్యమం దాదాపు వందేళ్ళ చరిత్ర దగ్గరేంది 1925లో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ కుట్ర కేసుల్ని నిర్బంధాన్ని, అణిచివేతనూ,నిషేధాన్ని ఎదుర్కొంటూ ముందుకు సాగింది. కార్మిక,కార్షిక పోరాటాల ఎర్రజెండాగా నిలిచింది. పీడితల ఆత్మబంధువై నడిచింది ఆంగ్లయ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా,జమీందారి,జాగేర్దారి,పెత్తం దారి విధానాలకు వ్యతిరేకంగా ఎన్నో విరోచిత పోరాటాలను నిర్మించింది. బొంబాయి,సూరత్,కలకత్తా,అహ్మదాభాద్ లాంటి చోట్ల పెద్ద ఎత్తున కార్మిక ఉద్యమాలు నిర్మించి,భారత కార్మిక వర్గాన్ని పోరాటోస్ముకులను చేసింది. తెలుగు మాగాణం మీద సాగిన విరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు యూదులు వీరమరణం పొందారు అని. నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి సంఘం సింగమై కదిలి,జమీందారీ,జగీర్ధారీ కోటలు కూల్చి,మూడువేల గ్రాములలో ఎర్రజెండా రాజ్యాన్ని స్థాపించింది. పదిలక్షల ఎకరాల భూమిని పంచి,వెట్టి చాకిరిని రద్దు చేసిన ఆ పోరాటం చారిత్రాత్మకమైనది. మట్టి మనుష్యులను విప్లవ యోధులుగా మలిచిన చరిత్ర దానిది. 1951 నుంచి 1967 దాకా కమ్యూనిస్టు ఉద్యమంలో స్తబ్దత,అంతర్మధనం నడిచింది. లక్షల పరితుల 1967 లో నగ్జల్భరి రైతుల భూమి పోరాటం. 11 మంది బలిదానం భారత వినిలాకాశంలో ఒక కొత్త మెరుపులను ఆవిష్కరించింది. నగ్జల్భరి,శ్రీకాకుళం,గోపి వల్లభాపూర్ తదితర ఎన్నో చోట్ల పోరాటలు బద్దలైనాయి. ఆ తర్వాత వాటి అనుభవాలను బైరిజు వేసుకుంటూ గోదావరి లోయ పోరాటం సాగింది. ఈ పోరాటాలన్నీ రివిజనిజం మీద, మితవాదం మీద ఆగ్రహంతో మరో కోసకు కొట్టుకపోయి అతివాద అవకాశవాద విధానాలకు బలయ్యాయి అని. ఎన్నో సంఘర్షణాలు–ఎన్నో అనుభవాలు. పీడిత ప్రజల అంకితభావం,ప్రజల కోసం ప్రాణాలు ఇవ్వడం ఒక విలువగా,విప్లవ తేజంగా భావించారు. యాభై అయిదు ఏళ్ల కాలంలో విప్లవ ఉద్యమం కోసం తమ ప్రాణాలర్పించారు. భారత విప్లవ ఉద్యమంలో,స్వతంత్ర ఉద్యమంలో,భగత్ సింగ్,ఆజాద్,అల్లూరి, కర్తార్ సింగ్ లాంటి వారు ఎందరో వీర కిశోరాలు తృణప్రాయంగా ప్రాణాలర్పించారు. ఇక నాగ్జల్భరి తరం లో కమ్రెట్స్ సత్యనారాయణ సింగ్,చారు మంజుందారీ, కాను సన్యాల్,దేవులపల్లి,తరిమెళ్ళ నాగిరెడ్డి,చంద్ర పుల్లారెడ్డి,కొల్లా వెంకయ్య,మాదాల నారాయణస్వామి. గోదావరి లోజ పోరాట వారదులుగా సరైన పంథా కోసం జీవితం అంతా శ్రమించిన కామ్రేడ్స్ రాయల సుభాష్ చంద్రబోస్,టీవీ కృష్ణ,కోట్ల రామ నర్సయ్య,రామచంద్రయ్య గద్దం వెంకట్రామయ్య, అమరవీరులు పిట్ల ఎల్లయ్య,ఏనుగు అప్పయ్య విద్యార్థి ఉద్యమ నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి లాంటి వారు ఎందరో అమరులయ్యారు ఒక్కరా... ఇద్దరా ఎన్నో వందల మంది ప్రాణార్పణ చేశారు అని ఆ అమర యోధులందరినీ పేరుపేరునా తలుచుకుందాం. నివాళులర్పిద్దాం. వారి త్యాగాలను గానం చేద్దాం. వారి బాటాను ఎంచుకుందాం. వారు ఆశించిన సోషలిస్టు రాజ్యం,ప్రజారాజ్య నిర్మాణం కోసం ప్రజలను వర్గ పోరాటాలలోకి,సామూహిక తిరుగుబాటులోకి సమీకరిద్దాం. ఈ పరిస్థితులలో విప్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి శపదం పునాలి. ఉద్యమాలలో ప్రాణాలర్పించిన అమరులను యాది చేసుకోవడం మన బాధ్యత. మరణించిన అమరుల స్పూర్తితో ఉద్యమాలలో ముందుకు పోవాలని మాట్లాడారు. ఈ సభలో అరుణోదయ కళబృందం ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు నుపా సరోజినీ,సభ్యులు పుప్పాల నాగేశ్వరరావు,వెల్కమ్ చలమన్న,పివైఎల్ డివిజన్ నాయకుడు కురసం ముకేష్,పార్టీ గ్రామ కార్యదర్శి కారం దూలయ్య కట్టం కోశయ్య,కారం కన్నారావు,వర్సా బాబురావు, మడివి సునీల్ వెలకం వెంకటేష్,సోయం రాము,పోడియం పెద్ద రవి, అరుణోదయ కళాకారుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు యువకులు మరియుమహిళలు




**బెల్లంపల్లి పట్టణం, ప్రజాగొంతుక న్యూస్: 6 నవంబర్**

బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డులో బెల్లంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్ ఆధ్వర్యంలో పలు వార్డులకు చెందిన గుడిసెల మనోహర్ మరియు శ్రీను యూత్ కి సంబంధించిన 200 పైగా సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారందరిని బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య కండువ కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు,చిన్నయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏది కూడా నెరవేర్చడం లేదని,కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలు విసుగు చెందారని , అంతేకాక ఇది ఆరంభం మాత్రమే ఇంకా బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, బి ఆర్ ఎస్ మైనార్టీ టౌన్ అధ్యక్షుడు ఎండి అలీ,16వ వార్డు బి ఆర్ ఎస్ అధ్యక్షుడు మద్దెల గోపి, 15వ వార్డ్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు పైడి మల్ల చంద్రశేఖర్,మరియు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## టోర్నమెంట్ కోసం పెళ్లిని సైతం పక్కన పెట్టిన యువతి

**ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )నవంబర్ 6/**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) వరంగల్ వాగ్దేవి కాలేజీలో కాకతీయ యూనివర్సిటీ టోర్నమెంట్ 21 23 సెప్టెంబర్ తెలియదులలో నిర్వహించారు ఆ పోటీలలో టేబుల్ టెన్నిస్ విభాగంలో సిల్వర్ మెడల్ తన కుమార్తె సిల్వర్ మెడల్ సాధించిందని కొండేటి షడ్రక్ బాబు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కూతురు ఉండేటి నవ్య 24 సంవత్సరాలు ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ నందు డిగ్రీ బి జెడ్ సి లో మొదటి సంవత్సరం చదువుతుంది సెప్టెంబర్ 25వ తేదీన పెళ్లి డేట్ కరాకలయినప్పటికీ ఈ టోర్నమెంట్ కొరకు డేటును వాయిదా వేసి ఈ టోర్నమెంట్కు పంపించడం జరిగిందన్నారు కేవలం పది రోజుల సమయంలోనే ఆట నేర్చుకొని గవర్నమెంట్ లో లో విజయం సాధించి సిల్వర్ మెడల్ కైవసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ టోర్నమెంట్ అయిన తర్వాత 28వ తేదీన పెళ్లి చేసి తమ అత్తవారింటికి పంపించడం జరిగిందని అన్నారు ఈ టోర్నమెంట్లో విజయం సాధించడంతో జాతీయస్థాయిలో ఆడే అవకాశం దక్కిందన్నారు ఇలాంటివారిని ప్రోత్సహిస్తే ఇలాంటి వారిని ప్రోత్సహిస్తే మరిన్ని విజయాలు సాధిస్తారని అన్నారు ఇంతటి విజయాన్ని సాధించిన తన కూతురిని బంధువులు కోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుతున్నట్లు తెలిపారు

## దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గా ఎండి జానీ పాషా



**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**

దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గా ఎండి. జానీ పాషా, కో – కన్వీనర్ గా కనితి రాముడు ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నియమించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. నూతనంగా ఎన్నికైన కన్వీనర్, కో కన్వీనర్లు మాట్లాడుతూ 420 హామీలతో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేసేందుకు, అందరి సమన్వయంతో మండలంలో బిఆర్ఎస్ పార్టీని మరింత పటిష్టపరిచేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా మాపై నమ్మకం ఉంచి, మాపై ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు , నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ , రావుల పల్లి రాం ప్రసాద్, సాగి శ్రీనివాస రాజుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీ, తునికి కామేష్,కణితి లక్ష్మణుడు,దామెర్ల శ్రీనివాస్,సరియం సీతారాం,నోముల రామిరెడ్డి, కొత్త మల్లేశ్వరరావు,జిలకర గంగరాజు, సోడి సురేష్, జంగిటి రాము,శీలం వెంకటేష్ సోడి రాజు, పుసం రాజేష్,యనబోయిన కోటేశ్వరరావు,ఉమ్మి నేని నాగరాజు,పుడకలపల్లి శ్రీను,తపలవలస కొండా, మడకం భూపతి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ అభిమాని ఆర్థిక సహాయం



ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోనీ లింగోజి గూడెం (2వార్డ్)కి చెందిన పోలేపల్లి బాలమణి గుండెపోటుతో అకాల మరణం చెందడం జరిగింది ఆ కుటుంబ పరిస్థితిని అలోచించి (కొడుకు రాంప్రసాద్)కి 10,000 ఆర్థిక సహాయం అందించిన సుంకరమోని శ్యామ్ ప్రసాద్.ఈకార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు తొర్పునూరి లింగస్వామి, మారుపాక సత్తయ్య, పెద్దగోని జంగయ్య, బాతరాజు దశరథ, మట్టపల్లి యాదగిరి, శ్రీమన్నారాయణ, నల్ల చంద్రశేఖర్, రమేష్, నరేష్,శ్రీను, లింగస్వామి, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం.



వలిగొండ నవంబర్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే లో ప్రతి ఒక్కరు వివరాలను ఎన్యూమరేటర్లకు ఇచ్చి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వేముల వీరేశం,మందుల సామెల్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే కాలం 7 లో సవరణ చేయాలి

మాజీ ఎంపీటీసీ బాసని చంద్రప్రకాష్
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 06

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి కుల గణన సర్వేలో కొన్ని మార్పులు చేపట్టాలని మండల మాజీ ఎంపీటీసీ బాసని చంద్రప్రకాష్ ప్రభుత్వాన్ని కోరారు ఆరవ తేదీ నుండి ఈ నెలాఖరు వరకు చేపట్టిన సర్వే లో కాలం ఏడులో ఉన్న నేతగాని, సాలె గాని వంటి పదాలను వ్రాయరాదని కోరారు. ఆ కాలంలో పద్మశాలి అని రాయాలని కోరారు. ఇది అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని తెలిపారు.

## లక్ష్మీనగరంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం :

మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో గల శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల శ్రీ అయ్యప్ప స్వామి వారికి బుధవారం అయ్యప్ప మాల ధారణ స్వాములు ఘనంగా ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు ఆరుట్ల రాజగోపాల చార్యులు పసుపు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీరి సత్యనారాయణ రెడ్డి గురుస్వామి వేముల శీను గురుస్వామి ఆధ్వర్యంలో గోసుల వెంకటేశ్వరరావు, పంపన పవన్ కుమార్, డింగి నాగేశ్వరరావు రెడ్డి గురుస్వాముల పర్యవేక్షణలో అయ్యప్ప స్వామి వారికి ఘనమైన పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, అష్టోత్తర శతనామావళి పూజా కార్యక్రమాలను వేదమంత్రాల సాక్షిగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో స్వాములు భజన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కులగణన ఇంటింటా సర్వేలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దంపతులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ మున్సిపల్ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న కులగణన సర్వే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సర్వేలో భాగంగా వార్డులలో ప్రతి ఇంటికి తిరగడం జరిగినది. మున్సిపల్ అధికారులు, అంగన్వాడి టీచర్లు, సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి స్టిక్కర్ల ను అంటిస్తుండడం జరిగింది.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 10,000 రూపాయల ఆర్థిక సాయం



ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం మరణించిన అశోక్, ఎక్వాయి పల్లి గ్రామపంచాయితీలో మరణించిన ఏదుల అలివేలు కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించారు. మృతదేహాలకు నివాళులర్పించి, ప్రతీ కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు మొత్తం 10,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ ఎంపిటిసి లచ్చి రామ్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు చందోజి బిక్షపతి, వెంకటేష్, లక్ష్మణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమ్మాన్ కార్యక్రమం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి బీషేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం :నవంబర్‌బీ06



శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానం జీర్ణోద్ధరణ పునః ప్రతిష్టాపన మహోత్సవం తిరుమలగిరి సాగర్ మండలం,అల్వాల గ్రామంలో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరిగింది...లనల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,అల్వాల గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానం జీర్ణోద్ధరణ పునః ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది... ఈరోజు అనగా బుధవారం దేవాలయం నందు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి దివ్య ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది....ఈ కార్యక్రమంలో భాగంగా పురోహితులు కాటేపల్లి తిమ్మయ్య శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది...ఆలయ ధర్మకర్తలు అనగా మన అల్వాల గ్రామ ప్రజలు జీర్ణోద్ధరణ పునః ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తదనంతరం సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం బుసిరెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ యంపిపి, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, పల్ రెడ్డి లక్ష్మారెడ్డి, పల్ రెడ్డి నరసింహారెడ్డి,పల్ రెడ్డి సదాశివ రెడ్డి, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,పల్ రెడ్డి కరుణాకర్ రెడ్డి, పల్ రెడ్డి శ్రీనివాస రెడ్డి,అల్వాల మాజీ సర్పంచ్ మరియు అల్వాల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## ఇచ్చిన మాట నిలబెట్టిన రాహుల్ గాంధీకి బీసీల మద్దతు

సమగ్ర కుల సర్వేతో బీసీలకు పెరుగుతున్న రాజకీయ ప్రాతినిధ్యం
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ కులగణన హామీని నిలబెట్టుకోవడంపై బీసీలంతా రుణపడి ఉంటారని, రాహుల్ గాంధీకి పట్ల కృతజ్ఞతాభావంతో ఉన్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమొని దేవేందర్ ముదిరాజ్ ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ బోయిన్‌పల్లిలో గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో జరిగిన కులగణనపై సదస్సులో రాహుల్ గాంధీ పాల్గొని ఈ సర్వేను బీసీల సామాజిక న్యాయం సాధనగా అభివర్ణించారు.దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, బీసీలకు పెరుగుతున్న రాజకీయ ప్రాతినిధ్యం మరియు వెనుకబడిన తరగతులకు ఉపాధి అవకాశాల కల్పనలో ఈ సర్వే ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు న్యాయం చేయాలన్న రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ మరియు ప్రజా ప్రతినిధులందరికీ బీసీ వర్గాల తరపున దేవేందర్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## జవహర్ నగర్ కార్యాలయంలో జెట్టింగ్ మిషన్ వాహన పూజా కార్యక్రమం



మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్
ప్రజాగొంతుక న్యూస్ నవంబర్ 06, జవహర్ నగర్.

జవహర్ నగర్ కార్యాలయంలో జెట్టింగ్ మిషన్ వాహన పూజా మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ చేతులు మీదుగా నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందికి పని భారం తగ్గించే విధంగా ఆధునిక యంత్రాంగంతో జవహర్ నగర్ ని శుభ్రపరిచే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు. ఈ పూజా కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజ్ కుమార్, బల్లి రోజా శారద, మనోధర్ రెడ్డి, వేణు కుమార్, నవీన్ కుమార్, పొన్నగంటి బాబు, ప్రేమల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, కమిషనర్ ప్రవీణ్ రెడ్డి, ఇతర అధికారుల మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహారాష్ట్ర దీగ్రస్ నియోజకవర్గం పార్టీ పెద్దలతో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక

మహారాష్ట్ర దీగ్రస్ నియోజకవర్గం పార్టీ పెద్దలతో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిమహారాష్ట్ర రాష్ట్రం యావత్మా ల్ జిల్లా ఎంపీ సంజయ దేశముఖ్ ని, పవన్ జైస్వాల్ ని మర్యాదపూర్వక కంగా కలిసినా , దీగ్రాస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త తెలంగాణ రాష్ట్రం వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఈ సందర్భంగా వారు ఇరువురు దీగ్రస్ నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు ఎన్నికల ప్రచారానికి కేవలం 15 రోజులే మిగిలి ఉందని వ్యూహాత్మక ప్రచార నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాణిక్ రావు ఠాక్రే ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, శివసేన పార్టీ పెద్దలు ఉద్ధౌఠాక్రే, ఎన్ సి పి పార్టీ పెద్దలు శరద్ పవర్ మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అశ్వరావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక నవంబర్ 6 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి






అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించడం జరిగింది.కోటి 30 లక్షల 80 వేల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది.అశ్వారావుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు అనుసంధానంగా 24.50 లక్షలతో మార్చురీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఊట్లపల్లి గ్రామంలో ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమ సైతం తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది.అలాగే రైతులకు ఇబ్బందు లేకుండా కొనుగోలు పారదర్శకంగా జరగాలని సూచించారు.ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఒక్కొక్క క్వింటాలుకు అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.వినాయకపురం గ్రామంలో 18 లక్షలతో 30 వేల రూపాయలతో కల్వర్టుల నిర్మాణం,17 లక్షలతో పంచాయతీ కార్యాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.తిరుమల కుంట పంచాయతీ పాకల గూడెం గ్రామంలో 7 లక్షలతో అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమలలో పాల్గొన్నారు.మొద్దులమడ గ్రామంలో గత వారం అగ్ని ప్రమాదంలో కాకా వీరయ్య గారి ఇల్లు కాలిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి తాత్కాలిక ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించారు.గుంటిమడుగు గ్రామంలో 15 లక్షల నిధులతో నూతనంగా నిర్మించే అంగన్వాడీ భవనానికి భూమి పూజ చేశారు.నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 18 లక్షలతో నిర్మించే వంట షెడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.సూర్యంపేట గ్రామంలో గత పర్యటనలో కరెంటు వ్యవస్థ సరిగా లేదని గమనించి నాలుగు లక్షల నిధులు కేటాయించి నూతనంగా విద్యుత్ లైను ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి బుధవారం నాడు ప్రారంభోత్సవం చేశారు.దత్తత గ్రామం చెన్నాపురం లో అంగన్వాడీ కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణానికి ఆరు లక్షలతో పనులు ప్రారంభించారు.కావడిగుండ్ల గ్రామంలో నూతన అంగన్వాడీ భవనం నిర్మాణం కోసం 10 లక్షల నిధులు కేటాయించి భూమి పూజ చేశారు.గోపన్న గూడెం గ్రామంలో 15 లక్షల వ్యయంతో సిసి రోడ్లు రిటర్నింగ్ వాల్ పనుల ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారికే పదవులు వస్తాయి

సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి వంద సభ్యత్వాలు చేసిన వాల్లకు సన్మానంచేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుపాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అందె బాబయ్య

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



కొత్తూరు మండలం లోని బిజెపి వంద సభ్యత్వాలు పూర్తి చేసిన వారికి సన్మాన కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు మంగలి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య గారు, పార్లమెంట్ కో కన్వీనర్ అండాపురం నర్సింహా గౌడ్ హాజరయ్యారు.కోత్తూరు మండలం లోని వందకు పైగా బిజెపి సభ్యత్వాలు పూర్తి చేసిన నాయకులకు, కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు, అందె బాబయ్య గారు వారిని షాలువాతో సన్మానించారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూప్రతి పోలింగ్ బూత్‌లో రెండు వందల సభ్యత్వాలు పూర్తి చేయాలని అన్నారు. ప్రజలు రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత కలిగి ఉండటంతో, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ లో కష్టపడ్డవారికి పదవులు వస్తాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే అత్యధిక సభ్యత్వాలు సాధించి, క్రియాశీలక సభ్యులుగా చేరాలని సూచించారు.అందె బాబయ్య మాట్లాడుతూసభ్యత్వం ముగిసే సమయం దగ్గర పడింది కాబట్టి, సభ్యత్వం చేయని ప్రతి కార్యకర్త త్వరలో వంద సభ్యత్వం పూర్తి చేసి క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా లోనే షాద్ నగర్ లో అత్యధిక సభ్యత్వం నమోదు చేయబడిందని వెల్లడించారు.నర్సింహా గౌడ్ మాట్లాడుతూసభ్యత్వం ముగిసే నాలుగు రోజుల్లో, ఇంకా వంద సభ్యత్వం పూర్తి చేయని వారు త్వరలో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ సింగ్, ఇస్నాతి శ్రీనివాస్, బిజెపి సభ్యత్వ ప్రముఖులు బావండ్ల మాణిక్యం, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, జొల్ల కుమార్, గణేష్, అంబటి శ్రీశైలం, ఎమ్మె వెంకటేష్, నర్సింహా, మధుసూదన్, మహేష్, ప్రశాంత్, ఇంద్రాసెనా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీను, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృత్యాధార బోధనకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

బెక్కంటి శ్రీనివాసరావు కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



కృత్యాదర బోధనకు ప్రభుత్వ పాఠశాలలు పెద్దపీట వేస్తున్నాయని నరసాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. దుమ్ముగూడెం మండలం నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలోని నడికుడి, ధర్మాపురం, డి. కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలను బుధవారం నాడు కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్ బెక్కంటి శ్రీనివాసరావు, సి ఆర్ పి జి దుర్గారావు సందర్శించారు.సందర్శనలో పాఠశాల ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించి పాఠశాలలో ముఖ్యంగా నిర్వహించిన అంశాలపై, బోధనలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో ఉండాల్సిన రికార్డులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి మార్గదర్శక సూచనలు ఇచ్చారు. అనంతరం పాఠశాలలో బోధన విద్యార్థి కేంద్రంగా నిర్వహించటం, విద్యార్థుల్లో కనీస అభ్యసనా సామర్థ్యాల సాధన దిశగా జరుగుతున్న కృత్యాధార బోధనను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. విద్యార్థులకు బోధనతో పాటు సహపాట్యంశాలపై కూడా దృష్టి సారించాలని ఉపాధ్యాయుల కు సూచనలు చేశారు. ఈ నేతృత్వంలో ప్రతిరోజు ఆఖరి పీరియడ్ పాఠశాలలో విద్యార్థులకు ఆటలు ఆడించాలని ఉపాధ్యాయులను కోరారు.నడికుడి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పొదుపు గురించి వివరించటం విద్యార్థులకు గ్రామస్తుల సహాయ సహకారాలతో విద్యార్థి నిధి లను ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ఒకటి, రెండు తరగతులకు బోధనోపకరణాలను ఉపయోగించి రసవత్తముగా పాఠాలు బోధించడం అహ్లాదకరమైన వాతావరణానికి శ్రీకారం చుట్టడం గమనార్హం అని అన్నారు.ధర్మాపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ అందించటం చాలా సంతృప్తినిచ్చిందని ప్రధానోపాధ్యాయులు కృషికి అభినందనలు తెలియజేశారు.అనంతరం డి కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో మౌలిక సదుపాయాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయటం జరిగింది అనంతరం గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, వెంకటేశ్వరరావు, సుశీల, వెంకటేష్, రమేష్ బాబు, శ్రీరాములు, నాగేంద్ర కుమార్, అనురాధ తో పాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన హిందూ స్మశానవాటిక వెంటనే ఏర్పాటు చేయాలి

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



విషయం:-వనపర్తి జిల్లా కేంద్రంలో హిందూ స్మశానవాటిక వెంటనే ఏర్పాటు చేయుట గురించి విజ్ఞప భారతీయ జనతాపార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బచ్చు రాము, పట్టణ అధ్యక్షులు తమరితో చేయు మనవి ఏమనగా వనపర్తి పట్టణం ఏర్పాటు అయి సుమారు 300 సం,, రాలు అవుతుంది. కానీ వనపర్తిలో నేటివరకు హిందూ స్మశానవాటిక గతంలో ఉన్నది సరిపోతలేదు కాబట్టి. దీనితో హిందువుల స్మశాన వాటికను నూతనంగా ఏర్పాటు చేయాలనిఖనన సంస్కారాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వనపర్తి పట్టణంలో ఇదివరకే మతాలవారికి స్మశాన వాటికలు వున్నా పట్టణంలో అత్యధిక జనాభా వున్నా కూడా హిందూ స్మశానవాటిక లేకపోవడం సిగ్గుచేటుగా వున్నది. ప్రస్తుతం పట్టణంలో జనాభాకు అనుగుణంగా స్థలం కేటాయించకుండా కేవలం కంటితుడుపుగా కొంత స్థలం కేటాయించగా అట్టి స్థలంలో ఖననం కొరకు త్రవ్వగా ఇదివరకే ఖననం చేసిన పుర్రెలు బయటపడుతున్నవి. మరియు దహనసంస్కారాలకు అక్కడ పనిచేసేవారు 20 నుండి వేల రూపాయల దాకా డిమాండ్ చేస్తుండంతో మధ్యతరగతివారు పేదవారు. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అన్ని రాజకీయ పార్టీలు, గత ప్రజా ప్రతినిధులు సనపర్తి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గొప్పలు. చెప్పుకుంటున్నారు. కానీ ఎవరైన మరణిస్తే 6 అడుగుల స్థలం లేక ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడినవి. ఇప్పుడున్న స్మశానవాటికలో కనీస సౌకర్యాలు లేవు. నీటివసతి, మరుగుదొడ్లు, మహిళలు దుస్తులు మార్చుకొనుటకు కావలసిన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వనపర్తి పట్టణంలో పరిసర ప్రాంతాలలో భూముల ధరలు విపరీతంగా పెరిగినందున ప్రయివేట్ స్థలాల్లో ఖననబిసంస్కారాలుచేయనీయడంలేదు.కావున వనపర్తి పట్టణ జనాభాను పరిగణలోకి తీసుకుని నూతనంగా స్మశాన వాటిక ఏర్పాటు చేసి మౌళిక వసతులు ఏర్పాటు చేసి పట్టణ ప్రజల ఇబ్బందులను తొలగించగలరని కోరుచున్నాము.ఇట్టి సమస్యపై తక్షణమే స్పందించగలరని కోరుచున్నాము. లేనిచో ఇట్టి సమస్యపై భారతీయ జనతాపార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా, నిరాహారదీక్ష కార్యక్రమాలు చేపట్టగలమని తమరికి మనవి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు సుమిత్రమ్మ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న వెంకటేశ్వర రెడ్డిఓ బి సి పట్టణ అధ్యక్షుడు కాటమను కృష్ణ గౌడ్ బత్తిని మధు వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి నవీన్ చారి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు బిజెపి చాణక్య నారాయణ రాములు గోవిందు సుబ్రహ్మణ్యం పాల్గొనడం జరిగింది భవదీయ భారతీయ జనతాపార్టీ, వనపర్తి జిల్లా.

# మంజూరైన అభివృద్ధి పనులను

## వెంటనే గ్రౌండింగ్ చేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

పనులలో నాణ్యతతో ఉంటేనే బిల్లుల చెల్లింపు.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 6: మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండి%శీ%గ్ చేయాలనీ,అభివృద్ధి పనులలో నాణ్యతతో ఉంటేనే బిల్లుల చెల్లింపు జరుగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు.బుదవారం కలెక్టర్ తన ఛాంబర్లో ఐటిడిఏ అధికారులతో బిటి రోడ్లు, విద్య మౌలిక సదుపాయాలు, ఎన్ హెచ్ ఎం. సబ్ సెంటర్లు, గ్రామ పంచాయతీ భవనాలు మరియు డి ఎం ఎఫ్ టి. గ్రాంట్లు, అభివృద్ధి పనుల పై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఐటిడిఏ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు, ఎన్ని గ్రౌండి%శీ%గ్ అయినవి, పెండింగ్ ఎన్ని ఉన్నవి వాటికి గల కారణాలను తెలుసుకున్నారు.మంజూరైన రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలు లోపించకూడ పూర్తి చేయాలని ఆదేశించారు.ఎం బి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతతో లోపం ఉంటే బిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు. పనులు నిర్దిష్ట గడువులోగాజరిగేలా ఇంజనీర్లు క్షేత్ర స్థాయిలో నిత్యం పర్య వేక్షించాలని ఆదేశించారు. గ్రౌండింగ్ కానీ పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 30 తేదీ లోపు పనులను ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశం లో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రమ్, ఎస్ ఓ రాజ్ కుమార్, డి ఈ లు, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# దేదీప్యమానంగాకొనసాగుతున్నకోటిదీపోత్సవం

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లో గత నాలుగు రోజులుగా భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న కోటి దీపోత్సవ కార్యక్రమాలు. గాజులరామారంలో ఇంత గొప్పగా వేలాదిమంది భక్తుల నడుమ హరిహర నామ స్మరణ చేస్తూ దీపాలను వెలిగిస్తుంటే సభా ప్రాంగణమంతా మరో కైలాసాన్ని పరితపిస్తుందని సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహిస్తున్న ఫౌండర్ చైర్మన్ నందుస్వామి, అఖిలేశ్వర్ స్వామి, శివారెడ్డి లను పేరుపేరున కొనియాడారు. ఈ సందర్భంగా అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కవి గాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ కోటి దీపోత్సవంలో భాగంగా రోజు నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలు కనులవిందుగా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని నాలుగవ రోజు కళా జాగృతి ఫౌండేషన్ వారు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు మంత్రముగ్ధుల్ని చేశాయని, ఆ చిన్నారులను వెనుక నుండి ప్రోత్సహిస్తున్న చైర్మన్ పద్మా వెంకటేష్, కళాకారులను అభినందించారు.తరువాత చిన్నారులకు శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ద్వారకా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సేకరించిన కొంత మొత్తాన్ని నకులేశ్వరి సిద్ధిపీఠం వారికి అందించారు.

# పర్ణశాల ను సందర్శించిన మైనింగ్ అధికారులు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం :

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పర్ణశాల దేవాలయాన్ని హైదరాబాద్ జోన్ సెంట్రల్ మైనింగ్ ఇన్స్పెక్టర్స్ బుధవారం సందర్శించారు. ముందుగా వారు గర్భాలయంలో స్వామివారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పంచవటి కుటీరం సుందర దృశ్యాలను, పురాతన శివాలయాన్ని, సీతమ్మ వారి నార చీరల ప్రదేశాన్ని సందర్శించి క్షేత్ర విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ మైనింగ్ ఇన్స్పెక్టర్స్ (హైదరాబాద్ జోన్) డిఎంఎస్ సవర్కర్, డిడిఎంఎస్'లు సనత్ కుమార్, కమలేష్, మణుగూరు సింగరేణి జిఎం రామ్ చందర్, ఓసి పిఓ-2 లక్ష్మీపతి గౌడ్, మణుగూరు ఓసి పిఓ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# నేడే వరి ధాన్యము కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 06:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి ధాన్యము కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం పోతారం, శబష్ పల్లి, గంగాయిపల్లి , దొంతి, పాంబండ, సీతారాం తండా, తాళ్లపల్లి తండా, లింగోజిగూడ, కొత్తపేట్ , వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి మరియు మెదక్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి పాల్గొనడం జరుగుతుంది. కావున పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, డైరెక్టర్లు, రైతులు, పాల్గొనగలరని కోరుచున్నారు.

# కార్తీక మాసం పూజలో పాల్గొన్న విజయేందర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..

కార్తీక మాసం రావడంతో భక్తులు ఘనంగా పూజ నిర్వహిస్తున్నారు గుర్రంపోడు మండలం జూనూతుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల విజయేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని అన్నారు

# ఛలో తుక్కుగూడ.. ధర్మ యుద్ధం మహాసభని విజయవంతం చేద్దాం



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్రం రాములు మాదిగ,జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు మాదిగ
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వై రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగలి వెంకట్ రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మాదిగ,అధికార ప్రతినిధి బొమ్మిరెడ్డి పల్లి.మొగులయ్య మాదిగ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.నేడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జరిగే ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధం మహాసభను మాదిగ జాతి ముద్దుబిడ్డలు విజయవంతం చేయడానికి వెళ్లడం జరిగింది.ఈ ధర్మ యుద్ధం మహాసభకు ఉమ్మడి కుల్కచర్ల మండలంలోని మాదిగ,మాదిగ ఉపకులాల నాయకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు సూచించారు.ఈ ధర్మ యుద్ధ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ వర్గీకరణ సాధించిన మహా నాయకుడు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు.కాబట్టి మండలంలోని మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత యువశక్తి యువజన సంఘం మండల కోశాధికారి శివని చుక్కయ్య మాదిగ,కుల్కచర్ల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జెట్టిగళ్ల వెంకటయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ కులకచర్ల మండల ఉపాధ్యక్షులు బక్కని ఆనందు మాదిగ, పుట్టపాడు రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పుర్ర బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు,ఇప్పాయిపల్లి మొగులయ్య మాదిగ, పీరంపల్లి శ్రీనివాస్ మాదిగ,దగ్గుల సురేష్ మాదిగ,వార్ల హనుమంతు మాదిగ అంతారం,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేలా కృషి





వాలిబాల్ ఆట ద్వారానే ఉద్యోగం సాధించాను
జాతీయ వాలీబాల్ ప్లేయర్, వాలీబాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కానిస్టేబుల్ ప్రవీణ్
ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్6) సూర్యాపేట:

వాలిబాల్ ఆట ద్వారానే తాను కానిస్టేబుల్ ఉద్యోగం సాధించానని, వాలిబాల్ తన జీవితం, తన ఆనందమని జాతీయ వాలిబాల్ క్రీడాకారులు, వాలీబాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కానిస్టేబుల్ ప్రవీణ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జూనియర్ కాలేజి నందు బుధవారం నాడు వాలిబాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవీణ్ అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా స్థాయి టోర్నమెంట్ ను స్థానిక కౌన్సిలర్ తహెర్ పాషా తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో వున్న నైపుణ్యం వెలికితీసి క్రీడాకారుల ను ప్రోత్సహిద్దాం క్రీడాకారుల దేశానికి అందిద్దామనే లక్ష్యంతో జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి తాను వాలిబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో వాలిబాల్ ఆటలు నిర్వహిస్తానని అన్నారు. తన తల్లిదండ్రులు యడవెల్లి వెంకటేశ్వర్లు, పద్మలు తనకు అండగా నిలుస్తూ తాను నిర్వహించే టోర్నమెంట్ లకు ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తహెర్ పాషా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రవీణ్ కు అభినందనలు తెలిపారు. తన లక్ష్య సాధనలో విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అజం బాబా, పిడి మల్లేషం,కౌన్సిలర్ బత్తుల జాని, విశ్వజ్ఞచారి, సీతారాం రెడ్డి, శ్రీనివాసులు, గడ్డం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా

## కట్కూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### పాల్గొన్న వ్యవసాయం మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంకట్కూరు గ్రామంలో ప్రజలకు ఆరోగ్య సేవలు లక్ష్యంగా సామాజికవేత్త, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న ఆర్విఎం ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత మెగా భారీ మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది ప్రజలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి మెడిసిన్స్ ఉచితంగా అందించారు . 40 మంది కి ఉచిత చికిత్స అందిస్తూ ,వారికి కావలసిన ఆపరేషన్ చేయనున్నట్లు ఆసుపత్రి వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనగుల శ్వేతా వెంకన్న మాట్లాడుతూ ప్రజలు బాగుంటే గ్రామం బాగుంటుందని ప్రజల ఆరోగ్యమే తమ లక్ష్యమని, రానున్న రోజుల్లో పలు గ్రామాల్లో ఉచిత క్యాంపులు ఏర్పాటు చేయిస్తామని అన్నారు.



# పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

## చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న

ప్రజా గొంతుక చేర్యాల



ప్రభుత్వం ద్వారా కొనుగోళ్ళు జరిపే (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకుని సంపూర్ణ మద్దతు ధరను పొందాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత- వెంకట చారి, డిడిఎం ప్రసాద్ తెలిపారు. సోమవారంనుండి సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు వాసవి కాటన్ ఇండస్ట్రీస్ లో ప్రారంభంఅయ్యాయి. 8 నుండి 12 శాతం తేమ ఉన్న పత్తికి క్వింటాల్ కు రూ.7521 నుండి7220 వరకు మద్దతు ధర ఉంటుందని, రైతులు తమ ఆధార్, బ్యాంక్ అకౌంట్,ఆధార్ తో అనుసంధానం ఉన్న మొబైల్ నెంబర్ను పత్తివిక్రయకేంద్రాలనుతీసుకురావాలని సూచించారు. సీసీఐ అధికారి అమిత్ మాట్లాడుతూ పత్తి తేమ శాతం12 శాతం మించకుండా తెచ్చుకోవాలని సూచించారు. తేమశాతం 12శాతం దాటితేపత్తిని కేంద్రాల్లో కొనుగోలు చేయబడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్కార్యదర్శి పరమేశ్వర్, వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, చేర్యాల మున్సిపాల్ చైర్మన్అంకుగారి స్వరూపరాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బైరగోని భాను గౌడ్, బండారికనకయ్య, బైతి శ్రీనివాస్, తడక లింగమూర్తి, పాల లక్ష్మీ నారాయణ, సింగపాకకుమార్, వంగ కృష్ణ రెడ్డి, పెసర్ల అంజయ్య, అర్జుల పోసిరెడ్డి, లక్ష్మీ నాయక్ మార్కెట్సిబ్బంది, సీసీఐ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు